NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
సోమవారం 18 -11-2024
03



## శాఖ దోర్నాల గ్రంథాలయం నందు కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 17.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, శాఖ దోర్నాల గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కవి సమ్మేళనాలు, సెమినార్లు రచయితల సందేశాలు కార్యక్రమం ఆదివారం జరిగింది. కవి సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. నారాయణ రెడ్డి, వి, నాగమూర్తి, ఈదర పెద్ద ఆంజనేయులు విద్యార్థిని విద్యార్థులకు, కవితలు వినిపించడం జరిగింది. కవిని గురించి విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు, నాగమూర్తి,ఎస్. నారాయణరెడ్డి చెప్పిన కవితలకు విద్యార్థిని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వి. నాగమూర్తిని, ఎస్. నారాయణరెడ్డిని, ఈదర. పెద్ద ఆంజనేయులు శాలువలతో ఘనంగా గ్రంథ పాలకుడు డి. వెంకటసుబ్బారెడ్డి సన్మానించారు. గ్రంథ పాలకుడు డి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ వి నాగమూర్తి, ఎస్ నారాయణ రెడ్డి, ఈదర పెద్ద ఆంజనేయులు చెప్పిన కవితలు, కవి యొక్క చరిత్రను గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారన్నారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## మండల బిజెపి కార్యశాల కార్యక్రమం

### క్రియాశీలక సభ్యత్వం మండలంలో25 మంది సభ్యత్వం నమోదు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 17.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని శివసదనం లో మండల బిజెపి కార్యాల కార్యక్రమం దోర్నాల మండల బిజెపి అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏనమల.నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం, జిల్లా పిలుపు మేరకు సభ్యత్వ నమోదు క్రియాశీలక సభ్యత్వం పెద్ద దోర్నాల మండలంలో 25 మంది సభ్యత్వ 0 నమోదు క్రియాశీలకం గా పని చేసిందని అన్నారు. పనిచేసిన సభ్యులందరికీ ధన్యవాదములు తెలుపుతూ మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేదల కోసం, రైతాంగం కోసం,130 సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి. పురందేశ్వరి నాయకత్వంలో సభ్యత్వము ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోనూ, సభ్యత్వ నమోదు చేయడము సభ్యులు కార్యకర్తలు అందరి కృషి చేసినందుకు గౌరవ కారణమన్నారు, ఒంగోలు బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వి. శివారెడ్డి పర్యవేక్షణలో మా నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వం నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ బిజెపి కార్యవర్గ సభ్యులు సయ్యద్.కాసింపీరా, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు అల్లూరి రెడ్డి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షు లు కే. గాలయ్య, లక్ష్మి రెడ్డి, దానియేలు, మండల బిజెపి నాయకత్వంలో సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,ధన్యవాదాలు తెలిపారు. బిజెపి మండల అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు,అభిమానులుఎంతో పట్టుదలతో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మైనార్టీ బిజెపి కార్యవర్గ సభ్యులు సయ్యద్.కాసిం పీరా మాట్లాడుతూ, పెద్ద దోర్నాల లో సభ్యత్వం నమోదు చేయుటకు నాకుబిజెపి కార్యకర్తలు,ప్రజలు, స్నేహితులు సహకారం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోబిజెపి నాయకులు బిజెపి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 5న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 17.

విశ్వహిందూ పరిషత్, ఆంధ్రప్రదేశ్ హైందవ శంఖారావం ఛలో విజయవాడ జనవరి 5వ తేదీన, 2025, జరిగే బహిరంగ సభ కు హిందువులంతా ఐకమత్యముతో తరలి వెళ్లి విజయవంతం చేయాలని తంగిరాల. అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లోని శివసదనములో విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే బహిరంగ సభకు హిందువులంతా తరలి వెళ్లే అందుకు సమావేశం ఆదివారం తంగిరాల. పద్మావతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తంగిరాల అశోక్ రెడ్డి, కిషోర్ రెడ్లులు మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు హిందువులంతా ఏకమై ఐకమత్యంగా ఉండాలని అన్నారు. హిందూ సమాజము స్వతంత్రముగా దేవాలయాలు నిర్మించుకున్న నాడు హిందువుల ఆలయాలు, ధార్మిక విశ్వాసాలు, భవిత కాపాడతాయని అన్నారు. ప్రభుత్వాల ద్వారా హిందూ దేవాలయాల నిర్వహణ చేయడము అనేది రాజ్యాంగంలోని 12,25,26 ఆర్టికల్ ప్రకారము రాజ్యాంగం ఉల్లంగనే కాకుండా హిందూ విశ్వాసాలపై తీవ్రమైన దాడి అవుతుంది.దేశ స్వాతంత్రాన్ని పొంది77 సంవత్సరాలు పూర్తయిన,హిందువులకు మాత్రం తమ దేవాలయాలు తాము నిర్వహించుకునే స్వాతంత్రత నేటికి రాలేదు అన్నారు. హిందూ సమాజంపై, హిందూ ఆలయాలపై ఉన్మాదముతో కుట్టపూరితముగా,దాడులు చేస్తున్న విదర్మీయులు, విద్రోహులను ప్రభుత్వాలు గుర్తించి అత్యంత కఠినముగా శిక్షించాలి , అని వివరించారు. ప్రభుత్వము ప్రజా పాలన కార్యాలయాలకు వినియోగించరాదు. పూజ ధర్మాచార్యుల శుభాశీస్సులతో దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా హిందువులు మనోభావాలను, సమస్యలను అర్థం చేసుకొని, ప్రభుత్వాలు వెంటనే స్పందించాలన్న లక్ష్యముతో విజయవాడలో జనవరి 5వ తేదీ 2025 నా జరిగే హైందవ శంకరావం, భారీ బహిరంగ సభను హిందువులంతా ఐకమత్యముతో తరలి వెళ్లి బహిరంగ సభను విజయవంతం చేయాలని, తంగిరాల పద్మావతి, అశోక్ రెడ్డి, కిషోర్ రెడ్డిలు కోరారు, ఈ కార్యక్రమంలో రామచంద్ర కోట, కటకానిపల్లె, కడప రాజు పల్లి, అయిన ముక్కుల, చిన్న దోర్నాల, వై చెర్లోపల్లి, చింతల అగ్రహారం, దోర్నాల తిమ్మాపురం తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు పురుషులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ కాదు..చంద్రబాబు బాదుడు : పుట్లూరి కొండారెడ్డి

### చంద్రబాబు పుణ్యమా అంటూ.. వెలుగొండ ప్రాజెక్టు 30యేళ్ళుగా..?
### చంద్రబాబు హామీలు..నీటి మీద రాతలే..!

బ్యూరో ఇంచార్జి(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త




ఏపీ సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి చంద్రబాబు బాదుడు అమలు చేస్తున్నారని ఆరోపించారు ప్రకాశంజిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్శి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి " పుట్లూరి కొండారెడ్డి " ఆరోపించారు. ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో " పుట్లూరి కొండారెడ్డి " నేతృత్వంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు నిత్యవసర ధరలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అధికారం చేపట్టిన నాటినుండి రాష్ట్రంలో నిత్యం నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించడంలో చంద్రబాబు సర్కార్ పూర్తిగా విఫలమైందంటూ ఆయన మండిపడ్డారు.అదేవిధంగా గతంలో చంద్రబాబు ప్రభుత్వం,అంతకుముందు ముఖ్యమంత్రులు కూడా ప్రాజెక్టు పనులను పూర్తి చేయలేకపోయారు. చంద్ర బాబు పుణ్యమా అంటూ గడిచిన 30 సంవత్సరాలుగా ఈ ప్రా జెక్టు పనులు కొనసాగుతూన్నే ఉండటం పట్ల,మొన్న చంద్ర బాబు సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టు కు ఎంత హీనంగా బడ్జెట్ కేటాయింపు చేశారో..?ఈ రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోండి అంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే కూటమి సర్కార్ మభ్యపెట్టే బడ్జెట్ందని, కూ టమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 8 నెలలకు ఎందుకు సాగ దీశారంటూ ఆయన ప్రశ్నించారు.ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలే బాబు డ్రామా ఆర్టిస్ట్ అని తేల్చాయన్నారు.బడ్జెట్ చూస్తే బాబు ఆర్గనైజ్డ్ క్రైమ్ తెలుస్తున్నే ఉంది అంటూ ఆయన దుయ్య బట్టారు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో భాగంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల హామీలు అమలు.. నీటిమీద రాతలే అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

## ఏపీకి కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామ్నాయం : సమన్వయకర్త బి.ఆర్ .గౌస్

### ప్రజాస్వామ్యం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి : తెలగలపూడి బుజ్జి
### ఏపీకి ప్రత్యేక హెూదా కాంగ్రెస్తోనే సాధ్యం : వుద్దండి మల్లికార్జున రావు

బ్యూరో ఇంచార్జి(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త



ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అయినా వైసీపీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించడంలో విఫలమైందని,అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి వాటిని అమలు చేసే విషయంలో అధికార కూటమి ప్రభుత్వం మాట తప్పి ప్రజలను మోసం చేసిందని, మహిళలకు ఇస్తానన్న ఉచిత బస్సు ప్రయాణం,నిరుద్యోగులు ఇస్తా అన్న నిరుద్యోగ భృతి ఇవ్వకపోగా ఈరోజు కరెంటు చార్జీల పెంపుతో మధ్యతరగతి జీవితాలపై తీవ్రమైన భారాన్ని మోపారని పై అంశాలన్నిటిలో ప్రభుత్వాన్ని నిలదీసి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని, రాబోయే రోజులలో ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర కాంగ్రెస్ పార్టీ పోషిస్తుందని,ప్రజలకు ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ ఉంటామని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త " బి ఆర్ గౌస్ " పేర్కొన్నారు.ఆదివారం నాడు ఒంగోలు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశానికి బిఆర్ గౌస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో ఒంగోలు నియోజకవర్గంలోని మండల కమిటీల ప్రక్రియను పూర్తి చేస్తామని, అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలకు ఇప్పటినుండే కార్యకర్తలను సంసిద్ధులను చేస్తామని,లౌకికవాదులు,కాంగ్రెస్ పార్టీ భావజాలం మీద,ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలనుకునే వారందరినీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మరియు ప్రజలకు అండగా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక అధ్యక్షులు వుద్దండి మల్లికార్జున రావు,జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండుప్రోలు ప్రసాద్,షేక్ కరీం భాష తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను అమలులో ఎన్డీఏ కూటమి విఫలం : లక్ష్మీనరసింహాయాదవ్

### లోకాయుక్తను,మానవ హక్కుల కమిషన్ కర్నూల్లోనే కొనసాగించాలి : మద్దిలేటి స్వామి
### ఉచిత గ్యాస్ పథకం "ఓ బూటకాపు హామీ" : ఉన్నిగొర్ల జనార్ధన్
### నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఊసేలేదు : పి.జీవన్ బాబు
### రాయలసీమ అసంపూర్ణ ప్రాజెక్టుల పై సవతితల్లి ప్రేమ : వై శేఖర్
### బడ్జెట్ విడుదలకు 8 నెలలు జాప్యం పై ఆంతర్యం ఏమిటి..? : వడ్డే రాజశేఖర్

బ్యూరో ఇంచార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త



ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ వ్యవసాయదారులకు నిరుద్యోగులకు మొండిచేయి చూపించిన కూటమి ప్రభుత్వం,కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైన చంద్రబాబునాయుడు, శ్రీబాగ్ ఒప్పందం ప్రకారము హైకోర్టును కర్నూల్లోనే ఏర్పాటు చేయాలి, కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్,డోన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి డిమాండ్ చేశారు.వివరాల్లోకెళ్తే ఆదివారం నాడు డోన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డోన్ సమన్వయ కర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా అధ్యక్షుడు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో బిజెపి, జనసేన, టిడిపి పార్టీలు కలసి అధికారం చేపట్టిన ఎనిమిది నెలలు అవుతున్న సూపర్ సిక్స్ పథకాలను ఎన్నికల మేనిఫె స్టోలో చేర్చి ఇంతవరకు వాటిని అమలు చేయకుండా రాష్ట్రప్రజలను మోసం చేస్తుండటం దారుణమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండి కూడా రాష్ట్రానికి రావలసినటువంటి నిధులను తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని,అదేవిధంగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇస్తానని చెప్పి వాటిని కూడా సక్రమంగా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అంటూ ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు.అంతేకాకుండా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మరి ఇంత వరకు వాటి విషయం చర్చించకపోవడం నిరుద్యోగులను మోసం చేయడం కాదా..? అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమలో సంపూర్ణంగా ఉన్నటువంటి సాగునీటి ప్రాజెక్టులు అన్నిటిని కూడా పూర్తిచేస్తానని మరి ఇంతవరకు వాటి విషయంలో చర్చించకపోవడం పై చంద్రబాబు ఎన్నికల హామీలు.. నీటి మీద రాతలకు ఇవే నిదర్శనంగా భావించవచ్చు అని పేర్కొన్నారు.ఆనాడు రాష్ట్ర విభజన జరిగినప్పుడు కర్నూల్లో రాజధాని ఏర్పాటు చేయాలి లేక హైకోర్టు ఏర్పాటు చేయాలని శ్రీబాగ్ ఒప్పందంలో ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా కర్నూల్ లో ఉన్నటువంటి హెచ్ఆర్సీని లోకాయుక్త కార్యాలయాలను కూడా కర్నూల్ నుంచి తరలించాలని ఆలోచించడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు.ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వచ్చిన వెంటనే బడ్జెట్ను ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుంది కానీ ఈ వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలలు తరువాత బడ్జెట్ను ప్రవేశ పెట్టడం ప్రజలను మోసం చేయడమే. కావున ఈ ప్రభుత్వం కచ్చితంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాటన్నిటిని కూడా అమలు చేయాలని చెప్పి కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఒకవేళ ఇచ్చిన హామీలను,సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుంటే కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి ఏ గతి అయితే పట్టిందో మీకు కూడా వచ్చే ఎన్నికల్లో అదే గతి పడుతుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి డోన్ నియోజక వర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్ధన్,జిల్లా లీగల్ సెల్ నాయకులు న్యాయవాది పి. జీవన్ బాబు,డోన్ నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వై శేఖర్,డోన్ మండల మాజీ అధ్యక్షులు వడ్డే రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు పి.హనుమాన్,రాజేష్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన వాల్మీకుల వనభోజన కార్యక్రమం

ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (17 నవంబర్ )






ఎమ్మిగనూరు పట్టణ పరిధిలోని వీవర్స్ కాలనీ గ్రౌండ్ ప్రక్కనగల గ్లోబల్ ఇండస్ స్కూల్ నందు వాల్మీకి వనభోజన సమితి నాయకులు బంగారు వెంకటేష్,రాఘవన్, కొండయ్య, మల్లయ్య కృష్ణమూర్తి,హుసేని, రామకృష్ణ, నారాయణ,రంగన్నల ఆధ్వర్యంలో వనభోజన మహెూత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఉదయం మహిళల ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూజలు నిర్వహించిన అనంతరం తులసి చెట్టుకు పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం డప్పుల శబ్దాలతో గ్లోబల్ ఇండస్ స్కూల్ నుండి ఆదోని బైపాస్ రోడ్ నందు గల ఆంజనేయస్వామి దేవాలయం దగ్గరకు చేరుకుని పూజలు నిర్వహించారు.తదుపరి నాయకులందరూ గ్లోబల్ ఇండస్ స్కూల్ నుండి వాల్మీకి సర్కిల్ కు బైక్ ర్యాలీ నిర్వహించి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. అనంతరం సభ సాంస్కృతి కార్యక్రమాలతో ప్రారంభమైంది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 80 వేల పైచిలుకు ఓటు బ్యాంకు కలిగిన వాల్మీకి సమాజానికి సంక్షేమ భవన నిర్మాణ నిమిత్తం స్థలాన్ని కేటాయించడమే గాక సంక్షేమ భవన నిర్మాణాన్ని కూడా త్వరలోనే సుసాధ్యం చేస్తానని వాగ్దానం చేసినందుకు మన స్థానిక ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి గారికి వాల్మీకి సమాజం తరఫున సభాముఖంగా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సభకు నూతనంగా హాజరైన వాల్మీకి సోదర, సోదరీమణులు సభాముఖంగా పరిచయాలు చేసుకోవడం జరిగింది. అనంతరం కుల బాంధవులందరూ కలసి సంతోషంగా వనభోజనాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మునిస్వామి, మధుబాబు, తిమ్మారెడ్డి, నామాల శ్రీరాములు, హరి, లక్ష్మన్న,రంగస్వామి, జగ్గాపురం ఉరుకుందు, రాజ్ కుమార్ నాయుడు, గట్టు జయన్న, రంగము నాయుడు, వీరేష్, ఈరన్న,రామన్న, ముక్కన్న, గౌరీనాథ్, తిరుమలనాయుడు, నరసింహులు, యాపిలయ్య తదితరులు పాల్గొన్నారు

## పురపాలక మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

**ఘనంగా ఎరుకలి అక్షయ్ జన్మదిన వేడుకలు**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని అంజయ్య కాలనీలో గల ఎరుకలి యాదయ్య బక్కమ్మల కుమారుడు ఎరుకలి శంకర్ నాగలక్ష్మిల కుమారుడు ఎరుకలి అక్షయ్ రెండవ జన్మదిన పురస్కరించుకొని ఆదివారం దేవరకొండ పట్టణంలోని పురపాలక లోని 20 మంది మహిళా కార్మికులకు చీరలు పంపిణీ పంపిణీ చేసి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్ తాత ఎరుకలి యాదయ్య మాట్లాడుతూ తన మనవడి జన్మదినాన్ని పారిశుధ్య కార్మికుల సమక్షంలో వారి ఆశీర్వాదంతో నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కోసి స్వీట్లు పంచారు. పేదవారి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జన్మదిన శుభ సందర్భంగా పేదలకు సహాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకలి అక్షయ్ తల్లిదండ్రులు ఎరుకలి శంకర్ నాగలక్ష్మి కుమారుడు మణికంఠ , కుమార్తెలు అల్లుళ్ళుఅల్లుడు నాంపల్లి శంకరమ్మ వెంకటయ్య, ఎనుగంటి నాగమణి యల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ రావు ఠాకూర్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం





నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్

నాగరెడ్డిపేట్ గ్రామంలో మన ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆదేశాల మేరకు అంతి లక్ష్మి రుకుం బాబు కిరణ్ రమేష్ గారి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాగిరెడ్డిపేట్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ విలేజ్ అధ్యక్షులు సాయ గౌడ్ వెంకట్ శ్రీనివాస్ గౌడ్ గోపాల్ మైనార్టీ అధ్యక్షులు షకీల్ హనుమాన్లు కుమ్మరి విట్టల్ కిషన్ దీనికి కిష్టయ్య కార్యకర్తలు సోషల్ మీడియా కార్యకర్తలు శీను యువ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డి జిల్లా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాలుగవ మహాసభను విజయవంతం చేయాలి: కుశలకంటి సాయిలు

నీలగిరి వార్త




భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ప్రచార కార్యదర్శి కుశలకంటి సాయిలు గారు విలేకరులతో మాట్లాడుతూ రేపు కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను కమల ఐలన్న వ్యవస్థాపక అధ్యక్షులు మన రాష్ట్ర నాయకులు అందరూ పాల్గొని మన కార్మికుల కోసం కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని మరియు ఆణిముత్యం కార్మికుల గురించి కార్మికుల సమస్యల పైన కొట్లాడే మన భవన నిర్మాణ రంగాల కార్మికుల కోసం ఎల్లవేళల అందుబాటు లో ఉండే మన కమల ఐలన్న గారు సభలో ప్రసంగించడం జరుగుతుంది అందువలన కామారెడ్డి జిల్లాలోని అందరు కార్మికులు ముఖ్యంగా ఎల్లారెడ్డి మండల మరియు పరిసరాల గ్రామాల కార్మికులు తప్పకుండా ఒక్కరోజు పని బందు పెట్టుకొని సభను విజయవంతం చేయాలని కోరుతున్నాం.

## కుట్రలతో అక్రమ అరెస్టులు చేస్తే చూస్తూ ఊరుకోం

**సీఎం రేవంత్‌ది నియంత పాలన**
**కాంగ్రెస్ నేతలది రాక్షస ఆనందం**
**ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి**
**నిర్భందాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు**
**త్వరలో వచ్చేది భారాస పాలనే**
**బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నారంటూ భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రజా పాలన అంటూనే అక్రమ అరెస్ట్ లు, నిర్భందాలను కొనసాగిస్తున్నారంటూ మండిపడ్డారు. నియంతృత్వ పోకడలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలను అణిచివేసే ధోరణి మంచిది కాదన్నారు. అక్రమంగా అరెస్ట్ లు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. అర్ధరాత్రిళ్లు ఎవరిని ఎలా అరెస్ట్ చేయాలని అంటూ సీఎం చర్చలు జరుపుతున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టితే మంచిదన్నారు. ప్రభుత్వాన్ని గాలికి ఓదిలేసి.. ఎవరిని అరెస్ట్ చేయాలి, ఎలా అణిచి వేయాలనే చూస్తున్నారన్నారు. ప్రజలు గెలిపించింది పరిపాలన సరిగా చేయాలని మాత్రమేనని సూచించారు. రేవంత్ రెడ్డి తీరుతో పోలీసులు సైతం నరకం చూస్తున్నారని వెల్లడించారు. అధికారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. లగచర్లలో ప్రజలను పోలీసులతో దాడులు చేయిస్తూ, అర్ధరాత్రిళ్లు కరెంట్ కట్ చేసి ఆడ వాళ్లపై అఘాయిత్యాలకు పాల్పడేలా ప్రోత్సహించడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజా పాలనలో స్వేచ్ఛ ఉంటుందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ నేతలను అణిచివేయాలని చూస్తున్నారన్నారు. ప్రశ్నించే ప్రజలను కూడా పోలీసుల లాఠీ దెబ్బలతో వారి కుటుంబాలను చిత్రహింసలు చేయడమే కాంగ్రెస్ చెప్పిన ప్రజా పాలనా..? అని ప్రశ్నించారు. ప్రజలు రేవంత్ రెడ్డిని తరిమి తరమి కొట్టే రోజులు దగ్గరే ఉన్నాయన్నారు. రానుంది భారాస పాలనే అంటూ రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## నృత్య కళాకారిణి సన్మానించిన 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్



**అభినందించి శాలువాతో సన్మానించిన తిమ్మాపురం పిఎసిఎస్ చైర్మన్ కొండ శ్రీశైలం యాదవ్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని పెద్ద రామాలయం వీధికి చెందిన చిలుకూరి అక్షర వెంకటేశ్వర భరతనాట్యంలో ప్రావీణ్యం సాధించి ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో నృత్యం చేసి సభకులని అలరించింది. ఈ సందర్భంగా సభలో ఆసీనులైన దేవరకొండ పట్టణంలోని 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ స్పందించి విద్యార్థినికి అభినందనలు తెలియజేసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ,చిలువేరు కాశీనాథ్ , పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘు రాములు కోశాధికారి పులిజాల శ్రీనివాసులు దేవరకొండ పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, ఏలే యాదయ్య, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ ,వనం పుష్పలత, తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆశీర్వదిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి ముసిని అంజన్, మార్కండేయ స్వామి దేవాలయ గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, వార్డు కౌన్సిలర్ గాజుల మురళి, చేనేత ఐక్యవేదిక జిల్లా నల్గొండ జిల్లా అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయానికి బోరు దాత
దాత బోరు దాత కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్

దేవరకొండ పట్టణానికి చెందిన 20 వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ లు శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయానికి బోరుదాతగా మోటార్ దాతగా ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం అధ్యక్షులు వనం జగదీశ్వర్, గౌరవాధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు ,ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్, కోశాధికారి చేరిపల్లి యల్లయ్యలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తయిన సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన కళా యాత్రను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే నవంబర్ 19 నుండి డిసెంబర్ 07 వరకు ప్రజాపాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగిందని, దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులచే జిల్లాలోని పెద్ద గ్రామ పంచాయితీలలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 07 వరకు గ్రామాల్లో తిరుగుతూ ఆరు గ్యారంటీల పై అవగాహన కల్పిస్తూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభమయ్యే విజయోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**కొడంగల్‌లో రెండు రోజులు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన కళాయాత్ర బృందం ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, అంతడుపుల నాగరాజు రాష్ట్రమంతా పర్యటిస్తారని ఆయన తెలిపారు. ఈ బృందాలు కొడంగల్ లోని రాఘవేంద్ర గార్డెన్ నందు ఈ నెల 18న సోమవారం సాయంత్రం 6 గంటలకు ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందంచే ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 7న అంతడుపుల నాగరాజు బృందంచే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . జిల్లా యంత్రాంగం, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ విజయోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా విచేస్తారని తెలిపారు. అదేవిధంగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డిలతో పాటు శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

## ఏ ఎస్ మండి బిర్యానీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

లింగంపల్లి డివిజన్, గచ్చిబౌలి గ్రామంలో లోని డీ.ఎల్. ఎఫ్ రోడ్ గేట్ నెంబర్ 3 ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏస్ మండి %ు% బిర్యాని రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాజమాన్యం వారి ఆహ్వానం మేరకు మాదాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, బిజేవైఎం రాష్ట్ర నాయకులు భరత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ రుచికరమైన భోజనం అందిస్తూ వ్యాపారాభివృద్ధి చెంది అనేక శాఖలు ఏర్పాటు చేయాలని కోరుకోవడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో వెంకటేష్, జగదీశ్, కృష్ణ, వంశీ, మరియు వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ స్కూల్‌గా ప్రతిష్టాత్మక 'జీ' అవార్డు అందుకున్న కిడ్జీ స్కూల్

**- దేశంలోని టాప్100 లో ఒకటిగా చందానగర్ కిడ్జి స్కూల్**
**- అవార్డు స్కూల్**
**- కరెస్పాండ్ అండ్ కోఆర్డినేటర్**
**జూహితేజ్వానీ,జితేందర్ తేజ్వానీ,అందుకున్నారు**




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష హిల్స్ కిడ్జీ స్కూల్ కు అరుదైన గౌరవం దక్కింది.దేశంలోనే 2300 అధిక సెంటర్స్ తో కిడ్జి స్కూల్స్ కలిగి ఉన్న స్కూల్స్ లలోని 100 ఉత్తమ స్కూల్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన స్కూల్ లను ఎంపిక చేయగా చందానగర్ స్కూల్ కి అత్యుత్తమ నాణ్యమైన విద్య,బోధన, ఆట, పాటల్లో విద్యార్థులకు శిక్షణను అందిస్తున్నట్లు గుర్తించి ఉత్తమ స్కూల్‌గా ఈ అవార్డును ప్రధానం చేశారు. శనివారం ముంబైలో జరిగిన కిడ్జీ స్కూల్ అవార్డుల ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ కిడ్జి స్కూల్స్ కరస్పాండెంట్ అండ్ కోఆర్డినేటర్, జితేందర్ తేజ్వాని, జూహి తేజ్వానిలు హాజరై 'జీ' అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న కిడ్జీ స్కూల్ లల్లో చందానగర్ స్కూల్ ఒకటిగా నిలవడం తమకెంతో గర్వకారణంగా ఉందని కరస్పాండెంట్ అండ్ కోఆర్డినేటర్ జుహీ తేజ్వాని, జితేందర్ లు సంతోషం వ్యక్తం చేశారు.తమ కృషి అంకిత భావానికి అవార్డు వరించిందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రశాంతంగా గ్రూపు -3 పరీక్షలు

హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 17):

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదివారం నిర్వహించిన గ్రూపు-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. స్టేషను పరిధిలో మెత్తం -14 పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం 5832 మంది అభ్యర్థులకు 3375 మంది హాజరుకాగా , 2457 మంది గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. సెంటర్ల వద్ద హయత్ నగర్ ఠాణా హౌస్ అధికారి పి.నాగరాజు గౌడ్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సారథి చైర్ పర్సన్‌గా ఎన్నికపై కళాకారుల హర్షం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ కళాకారుల భవన్ నందు జరిగిన సమావేశం లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ కళా కారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి సేవరత్న అవార్డు గ్రహిత యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గా దివంగత ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె గుమ్మడి వెన్నెల వెన్నలక్కను ప్రభుత్వం నియమించడం పై ఉద్యమ కళా కారులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన చైతన్యం కల్పించడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని గర్వంగా చాటేందుకు కృషి చేస్తారని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తరువాత తీసుకున్న నిర్ణయంను కళా కారులు అందరూ స్వాగతీస్తున్నాం అని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి వర్యులు కళా కారులు కు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ కోరుతూ ఉద్యమ కళా కారులకు గుర్తింపు కార్డులను అందజేయాలని కోరుతూ అర్హులైన కోరుతూ ఉద్యమ కళా కారులను సారథి లో 1000 మంది కళా కారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్యమ వృద్ధ కళా కారులను గుర్తించి నెలకు 20 వేల గౌరవ వేతనం చెల్లించాలని ఇవ్వగలరని కోరుతూ తెలంగాణ ఉద్యమ కళా కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి 10వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని అలాగే ఇందిరామ్మా ఇండ్లులో 10 శాతము ఉద్యమ కళా కారులను ఆదుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ను కళాకారులూ కోరుతున్నాము ఈ కార్యక్రమంలో నేరెళ్ల తిరుమల గౌడ్ బొజ్జ కనకయ్య బొడ్డు రాములు వారాల దేవయ్య మానువాడ లక్ష్మీనారాయణ బుర్రి శంకరయ్య సావనపల్లి శ్రీనివాస్ కనపర్తి హన్మాండ్లు చిలుముల రమేష్ చారి దొంగరి లక్ష్మీరాజం మొగులోజు లక్ష్మీరాజం ఆడెపు చందు మారుపాక శంకర్ గుమ్మడి రాజేశం గౌడ్ మిద్దె వినీత్ అన్నార హరీష్ వెదిరే రవి మామిళ్ళ సత్తయ్య బొడ్డు నారాయణ కళాకారులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ గేమ్స్ ఎంపికైన అభ్యర్థులను అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ సుబేదారి నివాస క్యాంప్ కార్యాలయం నందు తమిళనాడులో ఈ నెలలో 22 ,23 జరిగే సౌత్ ఇండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ గేమ్స్ కి తెలంగాణ రాష్ట్రం నుండి ముగ్గురు ఎంపిక అవ్వగా నేడు వారి కోచ్ కమల్ నేషనల్ జిమ్ భీమారం లో శిక్షణ తీసుకుంటున్నారు. మన జిల్లాకు చెందిన 52 కేజీల విభాగంలో వాస్కుల నీషంక , 74 కేజీల విభాగంలో దొంగల పవన్, 105 కేజీల విభాగంలో సిద్ధబోయిన ప్రణయ్ కోచ్ హనుమకొండ జిల్లా సెక్రెటరీ సంఘాల కమల్ ను అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి మన జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతలు మరిన్ని పతకాలను తీసుకురావాలని తెలియజేశారు.

## పేద విద్యార్థిని ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఐనవోలు మండల పరిధిలోని వనమాలకనపర్తి గ్రామానికి చెందిన సింగారపు లాస్య ఛత్తీస్గఢ్ రాష్ట్రం రాయపూర్ ఎన్ఐటి కళాశాలలో ఇంజనీరింగ్ సీట్ సాధించి కళాశాల ఫీజు కట్టలేని పరిస్థితిలో హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి రాగానే వెంటనే వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజ స్పందించి విద్యార్థిని లాస్య కి తనవంతు సహాయంగా 1లక్ష రూపాయల అందజేసి అనంతరం తన మిత్రుడు కరణ్ రాజు తో 1లక్ష రూపాయలు మరియు ఎమ్మెల్యే సూచన మేరకు 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ 5000 నాయకులు, కార్యకర్తలు తమ తమ వంతు ఆర్థిక సహాయాన్ని విద్యార్థినికి అందించారు.తమ బిడ్డ చదువుకోసం ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి వారి మిత్రునికికాంగ్రెస్పార్టీనాయకులకు,కార్యకర్తలకుకృతజ్ఞతలుతెలియజేసినవిద్యార్థిని తల్లితండ్రులు.

## నేడు ఇందిరా మహిళా శక్తి మేళ ప్రారంభం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, కంప్యూటర్ ఎంబ్రాయిడరి, చేనేత వస్త్రాలు,ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు**

**స్వశక్తి మహిళలకు అండగా నిలవాలి**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



సోమవారం ఉదయం 11 గంటలకు హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఇందిరా మహిళా శక్తి మేళాను జిల్లా మంత్రి ప్రారంభించనున్నారని. ఈ మేళాను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడోక ప్రకటనలో కోరారు.ఈ మేళాలో వరంగల్, హన్మకొండ లతో పాటు పలు ప్రాంతాల చేనేత వస్త్రాలు, వివిధ సౌందర్య ఉత్పత్తులు ప్రదర్శిస్తారని, ఇందులో చేనేత వస్త్రాలతో పాటు వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, పసుపు మసాలా ఉత్పత్తులు, మహిళల వస్త్రాలపై కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్, కొబ్బరి, పల్లీలు, నువ్వులు, సన్ ఫ్లవర్ స్వచ్ఛమైన నూనె వివాహమైనా, గృహప్రవేశమైనా అవసరమయ్యే ఐరేని, బోనాల కుండలు ఈ మేళాలో విక్రయించనున్నారని అన్నారు. మహిళా స్వశక్తి సంఘాల సభ్యులచే తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకునే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు.సోమవారం ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ మేళా కొనసాగుతుందని, వరంగల్, హన్మకొండ జిల్లాలలోని ప్రజలందరూ ఈ మేళాను సందర్శించి నాణ్యమైన ఉత్పత్తులను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి, తద్వారా చేనేత పరిశ్రమ, వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను ఆదరించాలని కలెక్టర్ కోరారు.

## వరి కల్లాల్లో ప్రభుత్వ కల్లోలం

**కాంటాలు కదలక కర్షకుల వెతలు.. ధాన్యం దళారుల పాలు**

**పత్తి రైతుపై తేమ కత్తి.. రైతన్నలను ఆదుకోవాలంటున్న సండ్రా**



తల్లాడ నీలగిరి వార్త:

కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్న చందంగా మారింది అన్నదాతల పరిస్థితి.ఒకవైపు మారుతున్న వాతావరణం, కమ్ముకొస్తున్న మబ్బులతో,మరోవైపు ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలుకు రూపొందించిన ప్రణాళికల అమలులో ఆలస్యం అవుతుండటం తో రైతుల వరి కల్లాల్లో ప్రభుత్వం కల్లోలం సృష్టిస్తుందని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వరి కోతలు మొదలైన సకాలంలో స్పందించకుండా ఆలస్యం చేశారని,దీంతో కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని అన్నారు. పత్తి రైతులకు కూడా ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సొసైటీ చైర్మన్ రెడ్డం వీర మోహన్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు,వెంకట్ లాల్,బద్దం కోటిరెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యా ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఫార్మసీ చట్టాలను కఠినంగా అమలు చేయండి

**రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్**

**63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను భారత దేశంలో అన్ని రాష్ట్రలలో జరుపు కుంటున్నారని అలాగే మన రాష్ట్రం లో కూడా ఫార్మసిస్ట్ లు అందరూ ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ పిలుపునిచ్చారు.

జాతీయ ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచూ ముఖ్య మంత్రి తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసీ ఆక్ట్ 1948సెక్షన్ 42 ని కఠినంగా అమలు చేయుటకు ఆదేశాలు ఇవ్వాలని,ఫార్మసీ చట్టాలను స్ట్రిక్ట్ గా అమలు చేసినట్లు అయితే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు.ఫార్మసిస్ట్ అంటే ప్రాణ రక్షకుడు అని, ప్రపంచము లోని అభివృద్ధి చెందిన దేశాలు అన్నీ కూడా ఫార్మసిస్ట్ లకు ఎంతో గుర్తింపు నిస్తూ మంచి గౌరవ ప్రధమైన వేతనాలు ఇస్తున్నారని,మన దేశంలో ఫార్మసిస్ట్లకు ప్రభుత్వాలు సరియైన గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చినారు.ఫార్మసిస్ట్ పేషంట్ కి వైద్యునికి వారధి లాంటి వాడని,ఏ చిన్న ఆరోగ్య సమస్య ఉత్పన్నమైనా అందరికి అందుబాటులో ఉండే ప్రదేశం ఫార్మసీ అని అక్కడ ఔషధాలతో పాటు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చి స్వస్థత చేకూర్చే ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఫార్మసిస్ట్ లే అని, ఐక్యరాజ్య సమితి 2018లో కజకి స్తాన్ లో జరిగిన వరల్డ్ హెల్త్ ప్రొఫెషనల్స్ అలయెన్స్ మహాసభలో సార్వత్రిక ఆరోగ్య సంసాధనకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయటమే ముఖ్యమని తీర్మానించిందని దీనిలో భాగంగా 2024 మే 22 న “థింక్ హెల్త్ - థింక్ ఫార్మసీ” అని ప్రపంచవ్యాప్త ప్రచారాన్ని చేపట్టిందని మన దేశంలో ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐ పి ఎ) ప్రతి ఏటా నవంబర్ మూడవ వారాన్ని జాతీయ ఫార్మసీ సప్తాహంగా పాటిస్తూ ఒక నినాదంతో ఫార్మసిస్ట్ ల ప్రాధాన్యతను ప్రజలకు మరింతగా తెలియ చేస్తున్నదని ఈ సంవత్సరం “థింక్ హెల్త్ - థింక్ ఫార్మసీ” అనే నినాదాన్ని ఎఫ్ ఐ పి సమ్మతితో స్వీకరించిందని ఐపిఎ దేశంలోని 17 లక్షల ఫార్మసిస్ట్ లకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని తెలిపారు.

అలాగే ఫార్మసిస్ట్ లు అధ్యాపకులుగా, పరిశోధకులుగా, ఔషధ ఉత్పాదకులుగా, ఔషధ నియంత్రణ అధికారులుగా పలు రంగాలలో కృషి చేస్తున్నారని,కమ్యూనిటీ ఫార్మసిస్ట్ లు, హాస్పిటల్ ఫార్మసిస్ట్ లు ప్రజలకు ప్రత్యక్ష సేవలు అందించే వృత్తి నిపుణులుగా ఉన్నారని,

హాస్పిటల్ లలో మన ఫార్మసిస్ట్ లు ఔషధ వితరణ సహా బహుముఖీన సేవలు అందిస్తున్నరని,చికిత్సలో ఔషధమే ఆయువు పట్టు. కానీ, ఔషధ నిపుణులైన వారికి వ్యవస్థలో అధికారుల పరంగాకాని, ప్రభుత్వ పరంగా గాని సరియైన గుర్తింపు లేదని,ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ సంస్థ ఆరోగ్య రక్షణ వ్యవస్థలో ఫార్మసిస్ట్ ల పాత్రను మరింత విస్తృత పరచాలని సూచించిందని మన హెల్త్ ఎకనామిస్ట్ లు మాత్రం ఫార్మసిస్ట్ ల పాత్రను న్యూనతరం చేస్తున్నారని . డి ఫార్మ్, బి ఫార్మ్, ఫార్మ్ డి వంటి ఉన్నత



చదువులు చదివిన ఫార్మసిస్ట్లు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతుండగా, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రజలకు సరియైన రీతిలో వైద్య సేవలు అందించడానికి తెలంగాణ రాష్ట్రం లో మన ముఖ్య మంత్రి ఫార్మసిస్ట్ల సేవలను గుర్తించి అన్ని మెడికల్ కాలేజ్ లలో, జిల్లా వైద్యశాలలలో హాస్పి టల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్ట్మెంట్లు వెంటనే నెలకొల్పాలని, వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసిస్ట్ల విధి విధాన నిర్వహణకు సపరేట్ ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, ఫార్మసీ చట్టాలను అమలు చేయాలని, పల్లె ధవాఖానా, బస్తీ ధవాఖానా ల్లో ఫార్మసిస్ట్స్ పోస్ట్స్ భర్తీ చేయాలని,ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ముగ్గురు ఫార్మసిస్ట్స్ ఉండాలని, ఫార్మసిస్ట్ లకు వారి విద్యార్హతలు ఆధారంగా మంచి వేతనాలు ఇవ్వాలని, ఫార్మసిస్ట్ లకు వారి సర్వీస్ లో కనీసం నాలుగు రకాల ప్రమోషన్స్ ఇవ్వాలని, ఇన్ సర్వీస్ ఫార్మసిస్ట్ లకు వారి విద్యార్హతల ఆధారంగా డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డ్రగ్స్ అనలిస్ట్, డైటీషియన్ రిక్రూట్ మెంట్ లో కనీసం 30% పోస్ట్స్ ఇవ్వాలని,ప్రతీ జిల్లా లో ఫార్మసీ సూపర్ వైజర్ పోస్ట్స్ శాంక్షన్ చేయాలని, మందులు ఉన్న ప్రతీ విభాగం లో ఫార్మసిస్ట్స్ పోస్ట్స్ శాంక్షన్ చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేయు చున్నాము.

## ప్రజా పాలన విజయోత్సవ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

వర్ధన్నపేట నీలగిరి వార్త.



వర్ధన్నపేట టౌన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజలు నియంతృత్వ పాలనకు చరమగీతం పలికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుని డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తి కానున్న శుభ సందర్భంలో నవంబర్ 19 న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో తలపెట్టిన ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతున్నదని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, బడుగు, బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం సహాయం రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంపు, రూ. 2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయం సహకయ సంఘాలకు వడ్డీలేని వేల కోట్ల రూపాయల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని అన్నారు. ఇందిరమ్మ పేరు వినపడని, కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పొందని గ్రామమే వుండదని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తేల్చి చెప్పారు. ఇందిరమ్మ సంక్షేమ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ తెచ్చిందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పరుగులు పెడుతున్నదని అన్నారు. ప్రజల శ్రేయస్సు, వికాసమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీల నిర్దేశకత్వంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ సమర్థ కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.

విజయోత్సవ సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు సందేశానిస్తారని ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టీజీక్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోత్ అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సమ్మెట మహేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, సీనియర్ నాయకులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మహమ్మద్ చోటే, పోశాల వెంకన్న గౌడ్, పోలెపల్లె బుచ్చిరెడ్డి, భీమా నాయక్, కఠ్ర హరీష్ రెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, తో వర్ధన్నపేట నియోజకవర్గ రాష్ట్ర, జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ నగరంలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. వరంగల్ నగరంలోని వాగ్దేవి కళాశాల, తాళ్ల పద్మావతి కళాశాల, సిల్వర్ క్రౌన్ ఉన్నత పాఠశాలలలో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.పరీక్ష నిర్వహణ గదులను, వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మంటపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగిన గ్రూప్ త్రీ పరీక్ష మొదటి పేపర్కు ఉదయం 10,913 అభ్యర్థులకు గాను 5,513 మంది హాజరైనారని,మధ్యాహ్నం గ్రూప్ 3 రెండవ పరీక్షకు 10,913 మంది అభ్యర్థులకు గాను 5489 మంది అభ్యర్థులు హాజరు, గైరు హాజరైనారు.కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ బత్తిని చంద్రమోహన్, రీజినల్ కోఆర్డినేటర్, సహాయ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, జిల్లా బయోమెట్రిక్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తేవాలి

**పెరిగిన ధరలగలుగునంగా కార్మికుల వేతనాలు పెంచాలి**

**ఏ, ఐ, ఎఫ్, టి, యు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం**



నర్సంపేట నీలగిరి వార్త.

ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీనివాస రైస్ మిల్ వద్ద సంఘం నాయకులు చిన్న పెల్లి పోశాలు అధ్యక్షతన జరిగిన కానాపురం ఏరియా మిల్ అండ్ హమాలి వర్కర్స్ యూనియన్ సమావేశం లో హమాలీ కార్మికులను ఉద్దేశించి ఏ. ఐ.ఎఫ్.టి.యు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగింది.దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కోట్లాది మంది కార్మికులు పని చేయడం జరుగుచున్నది. ఆ అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావటంలేదు, పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కానీ, యాజమాన్యాల ద్వారా కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా శ్రమదోపిడికి గురి కాబడుతున్నారు. ఈ అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి కనీస వేతనాలను అమలు చేయాల్సిన పాలకులు, యాజమాన్యాలకు, పెట్టుబడిదారి వర్గాలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మికుల శ్రమను మరింత దోచుకొనుట కు పాలకులు అవకాశం కల్పిస్తున్నారు.

22 డిసెంబర్ 2024తో యజమానులతో కార్మిక వర్గం చేసుకున్న గత ఒప్పందము ముగుస్తున్నందున, కార్మికుల వేతనాలను పెరిగిన నిత్యవసర వస్తువుల సరుకుల ధరలకు అనుగుణంగా పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి. కార్మికులకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగు పరచాలి. 50 సంవత్సరములు నిండిన హమాలీ కార్మికులకు ప్రభుత్వం నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి. మరింత కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాలను మెరుగుపరచాలి, మహిళా కార్మికులు పనిచేసే ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి, మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలి, పబ్లిక్ రంగ సంస్థల ప్రవేటికరణను ఆపివేయాలి, రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతికి ఉపయోగించుతున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి, అలాగే కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి కనీస వేతనాలు అమలు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని కార్మికవర్గానికి పిలుపునివ్వడం జరిగింది.

అలాగే ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్న పెల్లి పోషన్న, పుల్లన్న, వెంకటేశ్వర్లు, కొము రయ్య, గుగ్గిళ్ళ రాజు, ఆ దొండ శ్రీను, యాకూబ్, రమేష్, యాకయ్య భూలక్ష్మి, రాణి, మంగమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి (గ్రీవెన్స్) రద్దు

**కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నవంబర్ 18 వ తేదీన (సోమవారం) జిడబ్ల్యు ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యుఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడేనేడోక ప్రకటన లో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## చంద్రాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయం

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

నీలగిరి వార్త

మహారాష్ట్ర చంద్రపూర్ నియోజకవర్గం ఆదివారం చంద్రపూర్ నియోజకవర్గం లోని రాజీవ్ గాంధీ చౌక్ లో జరుగుతున్న సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నానాజీ ప్రవీణ్ పద్వేకర్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన చంద్రపూర్ నియోజకవర్గం మ శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రవీణ్ ఒక సామాన్య కార్యకర్త విద్యార్థి రంగం నుంచి వారి ప్రయాణాన్ని సాగించారు కాంగ్రెస్ పార్టీ చంద్రపూర్ నియోజకవర్గంలో ముఖ్య పాత్ర పోషించారు ప్రవీణ్ కి అధిష్టానం ఒక సామాన్య కార్యకర్తకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం చాలా ఆనందమని చంద్రాపూర్ నియోజకవర్గ ప్రజలు ఇలాంటి మంచి వ్యక్తిని గెలిపించుకొని మన చంద్రాపూర్ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో చేస్తున్న అభివృద్ధి లాగా పెద్దలు రాహుల్ గాంధీ, ఖర్గే , వేణు గోపాల్, కొప్పుల రాజు ద్వారా అభివృద్ధి పరచుకోవాలని కోరారు . ఇలాంటి సభ జరగడం చాలా ఆనందంగా ఉంది ఇలాగే మీ ప్రేమ ఆధార అభిమానాలు ప్రవీణ్ మీద ఉండాలని 20వ తారీకు జరిగే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని రామకృష్ణ కోరారు. అనంతరం పలు డివిజన్లో లో ప్రచారం చేశారు.

